తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం 4 ఏప్రిల్ 2025 | పేజీలు : 08
Follow :



# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

## కల్వకుర్తి ప్రాంతం అభివృద్ధి చూసి ఓర్వలేక పోతున్న బీఆర్ఎస్ నాయకులు

- మాజీ మంత్రి హరీష్ రావు అసత్య ప్రచారాలను ప్రజలు విశ్వసించరు
- పీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్
- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ్మ

కాంగ్రెస్ పార్టీ గతంలో లంబాడాలు బీసీ ఈ గ్రూపులో ఉంటే దివంగత మాజీ ఇందిరాగాంధీ ఎస్టీల్లో చేర్చి రిజర్వేషన్లతో పాటు అన్ని సదుపాయాలు కల్పించి ఆదుకున్నారన్నారు.అదేవిధంగా రేవంత్ రెడ్డి సేవాలాల్ మహారాజ్ జయంతి రోజును సెలవు దినంగా ప్రకటించి అసెంబ్లీ సమావేశాల్లో గోర్ బోలి భాషను భారత రాజ్యాంగంలో 8వ షెడ్యూలో చేర్చి 23వ భాషగా గుర్తించాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగింది అన్నారు.అదేవిధంగా ఉద్యోగాలు ఇస్తామన్న మాట మీద సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసిన గొప్పతనం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెల్లుతుందని అన్నారు. మహిళకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500లకే గ్యాస్ సిలిండర్,10లక్షలు ఆరోగ్యశ్రీ,రైతు రుణమాఫి,వ్యవసాయ ఉపాధి కూలీలకు రైతూ భరోసా వంటి హామీలను నెరవేర్చామన్నారు.కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కోన్ని వందల కోట్లు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తుంటే ఇక్కడి ప్రాంత బిఆర్ఎస్ నాయకులకు మింగుడుపడక ప్రజలలో కనుమరుగైపోతామని అసత్య ప్రచారాలతో ప్రగతిని అడ్డుకుంటురాన్నారు.

**కడ్తాల్ ఏప్రిల్ 03(జనంసాక్షి):**
కాంగ్రెస్ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీ మేరకు 22 వేల కోట్ల,తో దాదాపు 26 లక్షల మంది రైతులకు అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపు రుణమాఫీ చేసి రైతుల కళ్ళల్లో ఆనందం నింపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని పీసీసీ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.గురువారం కడ్తాల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పీసీసీ సభ్యులు ఆయిల్లో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..దేశంలో ఎక్కడ చేయని విధంగా రాష్ట్రంలో జనగణనతో పాటు కులగణన చేసి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ బీసీల సంఖ్య తేల్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ విద్యా ఉద్యోగ స్థానిక ఎన్నికల్లో ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించిన ఘనత రేవంత్ రెడ్డి,కి దక్కిందన్నారు.అదేవిధంగా లంబాడాలకు ఏమి చేయలేదని మాట్లాడిన హరీష్ రావు మీరు మర్చిపోయారా..రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కొరకు రోజుకు 18 గంటలు పనిచేస్తూ ఈ రాష్ట్రంలో అన్ని రంగాల్లో ముందు తీసుకుపోవాలని కృతనిశ్చయంతో ఉన్న నాయకుడుని అన్నారు.రేవంత్ రెడ్డి గారు పుట్టిన గడ్డపైన హరీష్ రావు నిందలు వేస్తూ వేల కోట్లు తీసుకెళ్లి కల్వకుర్తికి ఆమనగల్లు అత్తగారింటికి రోడ్లు వేస్తున్నారని పలుమార్లు విమర్శిస్తుంటే నియోజకవర్గ నాయకులు చప్పట్లు కొట్టడం ఎంతవరకు సమంజసమని అన్నారు.ఈ ప్రాంత అభివృద్ధికై హరీష్ రావు,కు కేటీఆర్ కు ఇష్టంలేకనే పలుమార్లు ఆమనగల్ కడ్తాల్ మండలాల్లో సమావేశాలు పెట్టి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అన్నారు. ధర్నాలు ఉద్యమాలు చేస్తే అరెస్టు చేస్తున్నారని దెయ్యాలు వేదాలు వెళ్ళించినట్టు గతంలో ధర్నా చౌక్ ఎత్తేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదనీ అన్నారు.అంబేద్కర్ గురించి మాట్లాడుతూ గొప్ప గొప్ప విషయాలు చెప్పడం కాకుండా గతంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చేస్తామనీ అన్నది మీరూ కదా అని విమర్శించారు.హెచ్ సి యు భూములు ముమ్మాటికి ప్రభుత్వానిదేని అది ప్రజల సొమ్మని కోర్టులో కొట్లాడి రేవంత్ రెడ్డి ప్రజల కోసం ఏదో చేయాలని తలుస్తుంటే బీఆర్ఎస్ నాయకులు విద్యార్థులను రెచ్చగొట్టి తప్పుదారి పట్టిస్తున్నారన్నారు.గతంలో ఏనాడు దక్షిణ తెలంగాణ వైపు చూడని నాయకులు,ఉత్తర తెలంగాణను మాత్రం అభివృద్ధి చేసిన నాయకులు ఈరోజు దక్షిణ తెలంగాణ అభివృద్ధిని చూసి అడ్డుకట్ట వేస్తుంటే ప్రజలు సహించలేకపోతున్నారని అన్నారు.రేవంత్ రెడ్డిని గన్ మెన్ లేకుండా వచ్చి చూడు అని అనడానికీ సిగ్గుండాలన్నారు. మేము ఈ వేదిక నుండి బీఆర్ఎస్ శ్రేణులకు హరీష్ రావుకు హెచ్చరిస్తున్నాం. ఈరోజు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెలకు 6500 కోట్ల రూపాయలు అసలు మిత్తి కడుతున్నారన్నారు.కాలేశ్వరం పేరుతో అప్పులు చేసి నీళ్లలో పోసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిదేనని ఆన్నారు.ఈరోజు ఆ ప్రాజెక్టు దేనికి పనికి లేకుండా పోయిందన్నారు.బతుకమ్మ చీరల పేరుతోటి కమిషన్లు కక్కుర్తి పడ్డ ఘనత టీఆర్ఎస్ పార్టీదే అన్నారు.ఔటర్ రింగ్ రోడ్ సైతం వదలకుండా అడ్వాన్స్ 30 సంవత్సరాలకు అమ్మిన చరిత్ర బీఆర్ఎస్ నాయకులది అని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా సంక్షేమ పాలన నడుస్తుందని అన్నారు.
–ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీచ్య నాయక్,గిరిజన సంఘ రాష్ట్ర నాయకులు హన్మ నాయక్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అశోక్,మండల యూత్ అధ్యక్షుడు బోస్ రవి,మల్లేష్ గౌడ్, రామచందర్ నాయక్,మంకీ శ్రీను,శంకర్ నాయక్, భానుకిరణ్, శ్రీకాంత్, తులసీరాం, బుచ్చయ్య,శ్రీను,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

**రాజేంద్రనగర్, ఏప్రిల్3(జనం సాక్షి)**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అలుపెరుగని పోరాటం, నైజాం నిరంకుశ పాలనలో ప్రజల హక్కుల కోసం పోరాడిన మహావీరుడు దొడ్డి కొమరయ్య అని అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు సిలిగే వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం హైదర్గూడా చౌరస్తాలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతిఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ళ పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ ఎం కొమురయ్యలు పాల్గొనగా వారితో కలిసి దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి జయంతి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కావడం సుధాకర్ విజయ్ కుమార్ ప్రణవభక్త సమాజం అధ్యక్షులు నరసింహ జయానంద రెడ్డి, నల్లింగ్ రమేష్, కిరణ్ చారి కిట్టు, రాజు, రావుల జగన్, వెంకట్ రెడ్డి, విశాల్ శర్మ, బాలకృష్ణ శశికాంత్, శర్మ, విజయ స్వామి తదితరులు పాల్గొన్నారు. మైలార్ దేవ్ పల్లి ...డివిజన్ లోని బాబుల్ రెడ్డి నగర్ లో కురువ సంఘం కార్యాలయంలో సంఘం వ్యవస్థాపకులు కొల్లంపల్లి శ్రీనివాస్ ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య 98వ జయంతి సందర్భంగా సంఘం ప్రతినిధులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల



వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ పాలమూరు కురువ సంగం జంట నగరాల అధ్యక్షులు ఎస్ .వెంకటేష్ మాజీ కౌన్సిలర్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య, శోషిత వర్గాల హక్కుల కోసం పోరాడిన మహా వీరుడు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, సంఘం పెద్దలు, పాలమూరు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జట్రం కృష్ణ మాట్లాడుతూ యువత పాల్గొని దొడ్డి కొమరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సంకల్పం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్పికెఎస్ కార్యదర్శి రామ్ చందర్, ఉప్పల్ శ్రీను, మల్లేష్, అశోక్ కుమార్ రాజ్ కుమార్, ప్రవీణ్, సన్నీ, ఆనంద్, రఘు, రవి, శేఖర్, శంకర్, శ్రీశైలం పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం తోనే సంక్షేమ పథకాలు

- సన్న బియ్యం పంపిణీ ఓ చరిత్రాత్మకం.
- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు హబీబ్ లాల.



**తాండూరు ఎప్రిల్ 3(జనంసాక్షి)**
ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలోని అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలు సద్వినియోగం చేసు కుంటున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు హబీబ్ లాల పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 23వ వార్డు వాల్మీకి నగర్‌లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు హబీబ్ లాల మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ ఓ చరిత్రత్మకమని తెలిపారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు.ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చోరవతో నే నియోజకవర్గం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతుందని తెలిపారు. నిరుపేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ భరత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జి. పరిమళ,వార్డ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటి కమీషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేసిన

### బిజెపి అధ్యక్షులు రామ్ ప్రదీప్



**నాచారం(జనంసాక్షి):** మీర్పేట్ హెచ్.బి. కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ పార్కు గత 6 నెలల నుండి మరమ్మత్తులు నత్తనడక లాగా కొనసాగుతున్నాయని బిజెపి డివిజన్ అధ్యక్షులు రామ్ ప్రదీప్ అన్నారు. రామ్ ప్రదీప్ గురువారం కాప్రా డిప్యూటి కమీషనర్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కు మరమ్మత్తు ల కొరకు వాకర్స్‌ను నిలిపివేయడం జరిగిందని, ఇప్పటి వరకు ఎలాంటి పనులు పూర్తి కాలేదని , దాదాపు 20 కాలనీల వాకర్స్, సీనియర్ సిటిజన్స్, మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే పిల్లలకు స్కూల్‌కి హాలిడేస్ రావడంతో పార్క్ లేక వాళ్ళ సంతోషాలకు దూరం అవుతున్నారని అన్నారు . త్వరలో పనులను పూర్తిచేసి కాలనీలోని వాకర్స్‌కు, పిల్లలకు ఆరోగ్యకరమైన , అహోల్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో తిమ్మారెడ్డి , సూర్యప్రకాష్ , జంగా బాలరాజు, తాళ్లపల్లి లింగం, ఎం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటిజంపై అవగాహన ర్యాలీ




**మల్కాజిగిరి,ఏప్రిల్4(జనంసాక్షి):** టోటల్ సొల్యూషన్ రిహాబిలిటేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఆటిజం స్పెక్ట్రమ్ డిసార్డర్ (ఏఎస్ డి) గురించి ప్రజల్లో అవగాహన పెంచడానికి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఆటిజం ఉన్న వ్యక్తుల హక్కులు, శ్రేయస్సు కోసం టోటల్ సొల్యూషన్ రిహాబిలిటేషన్ సొసైటీ ఏప్రిల్ 2న ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆటిజం గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,ఆటిజం అంటే ఏమిటి, దాని లక్షణాలు, కారణాలు, చికిత్స విధానాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు,ఆటిజం పట్ల సమాజంలో నెలకొన్న అపోహలు, అజ్ఞానాన్ని తొలగించేందుకు తమవంతు కృషి చేస్తున్నామని అన్నారు. ఆటిజం ఉన్న వ్యక్తుల ప్రతిభను, సామర్థ్యాలను గుర్తించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించామని ఇందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసినట్లు తెలిపారు. ఆటిజం ఉన్న పిల్లల తల్లిదండ్రులకు, సంరక్షకులకు మానసిక మద్దతు అందించేందుకు కౌన్సిలింగ్ తరగతులు నిర్వహించి పిల్లల సంరక్షణలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు సూచనలు, సలహాలు అందించామని తెలిపారు. టోటల్ సొల్యూషన్ రిహాబిలిటేషన్ సొసైటీ చేసిన ఈ కార్యక్రమం సమాజంలో అవగాహన పెంచడానికి, ఆటిజం ఉన్న వ్యక్తులకు మద్దతునివ్వడానికి ఎంతగానో ఉపయోగపడుతుందనీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాగేష్ నాయర్,పూజ రాగేష్, దీప తదితరులు పాల్గొన్నారు.

## దొరల అరాచకాల నుంచి ప్రజలను విముక్తి చేసేందుకు పోరాటం చేసిన విప్లవ వీరుడు దొడ్డి కొమురయ్య

➤ సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్



**తాండూరు ఎప్రిల్ 3(జనంసాక్షి):** భూస్వాములు, దొర ల అరాచకాల నుంచి ప్రజలను విముక్తి చేసేందుకు వీరోచితమైన పోరాటం చేసిన విప్లవ వీరుడు కమ్యూ నిస్టు యోధుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానా లపై పేద ప్రజల భూములు లాక్కోవడానికి ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం ఉధృతం చేయాలని సిపిఎం పిలుపు నిచ్చారు. గురువారం సిపి ఎం పార్టీ ఆధ్వర్యం పట్టణంలో ని దొడ్డి కొమరయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దొడ్డి కొమరయ్య సాధారణ గొర్రెల పెంపకం దారుల కుటుంబంలో జన్మించినప్పటికీ దొరల, భూస్వాముల అరాచకాలను తట్టుకోలేక యువతి, యువకులను ఏకం చేసి వారి ఆగడాలకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం చేశారన్నారు. అణిచివేతకు వెట్టిచాకిరి, దోపిడీకి పీడనాలకు వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టుకొని విసునూరు దొరల ఆగడాలను అరికట్టించడంలో ముందు వరసలో ఉండి పోరాటం చేసిన విప్లవ వీరుడు కమ్యూనిస్టు యోధుడు దొడ్డి కొమరయ్య అని తెలిపారు. విసునూరు దేశ్ముఖ్ లు మనుషులను వెట్టి చాకిరీ చేయించడంలో, వడ్డీలు వసూలు చేయడంలో రకరకాల శిక్షలు, జరిమానాలు విధించి ప్రజలను ఎంతో ఇబ్బంది పెట్టే వారని వీటికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరచి నిర్మూలించగలిగిన మహా వ్యక్తి దొడ్డి కొమరయ్య అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దొరలు, భూస్వాముల తుపాకీ తూటాలకు బలి అయిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తిగా తీసుకొని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నుండి భూమి లాక్కోవడం హైదరాబాద్ లో విశ్వవిద్యాలయం యూనివర్సిటీ భూములు 400 ఎకరాల భూమిని కార్పొరేట్లకు పెట్టుబడుదారులకు విలువైన భూములను అమ్ముకోవడానికి ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలనిచేయాలనీ అక్రమ కేసులతో అరెస్టులతో ప్రజా ఉద్యమాలని ప్రభుత్వాలు ఆపలేవని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులపై అక్రమ కేసులు లాటి చార్జి చేయడానితీవ్రంగా ఖండించారు. తెలంగాణ ప్రజలందరు మేల్కోవాలని, హైదరాబాద్ యూనివర్సిటీ భూములను కాపాడుకోవాలని , మేధావులు, ప్రజలు, విద్యార్థులు, యువకులు పోరాడాలని పిలుపు నిచ్చారు .ఈ కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు నాయకులు సురేష్ ,మల్లప్ప, నర్సిములు, వెంకటప్ప ,బిచ్చప్ప, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌సియు యూనివర్సిటీ వేలాన్ని ప్రశ్నిస్తే విద్యార్థి సంఘాలు అరెస్టులా

➤ ప్రజాపాలనా - నిర్బంధ పాలనా : విద్యార్థి నాయకులు



**శంషాబాద్, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** విద్యార్థి సంఘాల నాయకులు చలో సచివాలయానికి పిలుపు ఇవ్వడంతో శంషాబాద్ పోలీసులు విద్యార్థి సంఘాల నాయకులను గురువారం ముందస్తుగా అరెస్టు చేశారు. విద్యార్థి నాయకులు మాట్లా డుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని వేలం వెయ్యొద్దాన్ని ప్రశ్నిస్తే ఏబీవీపీ విద్యార్థి సంఘాలు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలను ముందస్తు అరెస్టులు చేస్తారా అని విద్యార్థి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనను వదిలేసి నిర్బంధ పాలన చేస్తుందన్నారు. హెచ్‌సియూ యూనివర్సిటీ విద్యార్థులు తమ భూములను కాపాడుకోవాలని ప్రయత్నిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులు చేత లాఠీచార్జ్ చేస్తుందన్నారు. ప్రజాపాలనంటే యూనివర్సిటీ భూములను అమ్మే పాలన అంటూ విద్యార్థుల సంఘాలు ప్రశ్నించాయి.నిర్బంధాన్ని ప్రయోగిస్తూ హక్కులు హరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వని స్థానిక ఎన్నికలలో విద్యార్థులు తగురీతులో బుద్ధి చెప్తారు. మా పాలనలో నిర్బంధాలు ఉండవని ప్రగతిభవన్ కంచెలు తీసివేసి ఇప్పుడు ప్రజల మీద విద్యార్థుల పైన నిర్బంధాన్ని ప్రయోగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనంటూ గొప్పలు చెప్పుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు విద్యార్థులను పోలీసులచే లాఠీచార్జ్ చేస్తున్నారని దుయ్యబట్టారు. హైదరాబాద్ గచ్చిబౌలి హెచ్ సి యు యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని యూనివర్సిటీకే కేటాయించాలి. 400 ఎకరాల భూమిని భవిష్యత్తు తరాలకు యూనివర్సిటీ అభివృద్ధి కోసం లేకుండా చేసి వేలకోట్ల రూపాయలకు అమ్మి కాంగ్రెస్ పార్టీ నాయకుల జేబులు నింపాలని చూస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ గచ్చిబౌలి హెచ్ సి యు యూనివర్సిటీ భూముల వేలాన్ని మానుకోవాలని విద్యార్థి సంఘాలు హెచ్చరించాయి.

## రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులను కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకమవ్వాలి : ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు ఎప్రిల్ 3(జనంసాక్షి):** రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులను కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకమవ్వాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి. మరియు ప్రోగ్రామ్ కో ఇంచార్జీ రాజీవ్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులను కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకమై పార్టీలకతీతంగా రాజ్యాంగాన్ని పరిరక్షించుకొని హక్కులను కాపాడుకోవాలని అన్నారు అదేవిధంగా మండలాల వారీగా పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశలు నిర్వహించి గ్రామ గ్రామన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించే విధంగా కార్యాచరణ ఏర్పాటు చేయాలని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా పనిచేస్తున్న ప్రతి కమిటీ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవ్వాలని సూచించారు.అనంతరం ఇంచార్జీ రాజీవ్ రెడ్డి కార్యక్రమానికి సంబంధించిన కిట్‌ను పార్టీ అధ్యక్షులకు అందజేశారు.ఈ సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, మహిళ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యూ ఐ తో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి : ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి





**తాండూరు ఎప్రిల్ 3(జనంసాక్షి):** విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం తాండూర్ పట్టణంలోని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో జరిగిన సైన్స్ ఫెయిర్ పోటీలో అద్వితీయ ప్రతిభ కనబరిచారు. వారి విజయం స్కూల్ కు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా అధ్యాపకుల సమర్పణకు గుర్తింపు, ఉత్తమ విద్యార్థుల ఎంపిక, మరియు వివిధ రంగాల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.ఈ ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్బిఓఎల్ సీఈఓ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ"విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి" అనే గొప్ప సందేశాన్ని అందించారు. విద్యార్థులు తమ నైపుణ్యాన్ని జాతీయ స్థాయిలో ప్రదర్శించడం అత్యంత అభినందనీయం అని ప్రశంసించారు. విద్యార్థుల విజయానికి తల్లిదండ్రుల మద్దతు, గురువుల ఉత్సాహభరిత ప్రోత్సాహం అత్యంత కీలకం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించేలా ప్రేరేపించిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్ తో పాటు ఉపాధ్యాయులు టీచర్లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి



**మల్కాజిగిరి,ఏప్రిల్4(జనంసాక్షి):** భూమికోసం భుక్తి కోసం వీరోచితంగా పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య అని బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న పేర్కొన్నారు. భరత్ నగర్ లోని బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యాలయంలో దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు యువకిశోరం దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. వారి బలిదానంతో నైజాం లోప్రజా పోరాటాలు విప్లవ తిరుగుబాటు పంతాను ఎంచుకొని సాయుధ పోరాటంగా మారిందని ఆయన మరణం ఎందరో త్యాగధనులకు కర్తవ్య బోధ చేసిందని ప్రజలు తరతరాల బానిసత్వం విముక్తి కోసం ఆయుధం పట్టేలా చేసిందని అన్నారు. భారతదేశంలో ప్రజా పోరాటాలకు వేగుచుక్క తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని ఆ పోరాటంలో దొడ్డి కొమురయ్య అమరత్వం వెలకట్టలేనిదని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి చేగురి రామ్మోహన్, కోశాధికారి బత్తిని నరసింహ గౌడ్, పరంధాములు, కార్యదర్శులు కాసర్ల నాగరాజు, పిట్టల భాస్కర్, వంగరి శ్రీనివాస్, బండ లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు రమేష్,వెంకటయ్య,ఈడిగ గోపాల్, గణేష్,వెంకటయ్య, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## పేదలకు సన్న బియ్యం పంపిణీ



**కొడంగల్, ఏప్రిల్ 03 (జనంసాక్షి):** కొడంగల్ మండలం టేకుల కోడ్ గ్రామములో రేషన్‌షాప్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం కార్యక్రమాన్ని కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్య నాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని తాహసిల్దార్ బి.విజయకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేద రైతుకు సన్నబియ్యం అందించాలనే సంకల్పంతో కార్యక్రమం ప్రారంభించారని పేద రైతులకు సూచించారు. కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, బస్వరాజు,నర్సప్ప, తదితరులు పాల్గొన్నారు.



### రాములవారి కళ్యాణానికి ఆర్థిక సహాయం అందజేత

**కీసర, ఏప్రిల్ 03(జనంసాక్షి):** ఆదివారం రోజున జరుగనున్న శ్రీ రామనవమి పండుగను పురస్కరించుకొని రాములవారి కళ్యాణానికి బండ్లగూడ వాస్తవ్యులు ఠాకూర్ భవాని సింగ్ శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయ కమిటీ బండ్లగూడ వారికి 25 వేల రూపాయలను విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ గండి యాదగిరి గౌడ్, మాజీ ఎంపీటీసీ ఊట్కూరు నరసింహ గౌడ్, మాజీ వార్డు సభ్యులు పోలు సంతోష్ గౌడ్, ఠాకూర్ గోవింద్ సింగ్ మరియు గ్రామ పెద్దలు రామ భక్తులు పాల్గొన్నారు.

### మాజీ మార్కెట్ చైర్మన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

**షాబాద్, ఏప్రిల్ 03 (జనంసాక్షి):** షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో సర్దార్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్తపల్లి లక్ష్మారెడ్డి మాతృమూర్తి కొత్తపల్లి పుష్పమ్మ ఇటీవల మృతి చెందిన సంగతి తెలుసుకొని వారి నివాసంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్‌తో కలిసి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ వేగుచుక్క దొడ్డి కొమరయ్య 98వ జయంతి వేడుకలు

- సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు




**చేవెళ్ల, ఏప్రిల్ 03 (జనంసాక్షి):** చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి హాజరై దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణా వేగుచుక్క దొడ్డి కొమురయ్య అని కొనియాడారు తెలంగాణ తొలి అమరుడు అని విసునూరు రామచంద్రారెడ్డి దొరను నిజం రజాకార్లను ఎదురొడ్డి పోరాడిన గొప్ప యోధుడు అని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి మల్గారి సత్తి రెడ్డి, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు మీనాక్షి, కందవాడ గ్రామ కార్యదర్శి నీలని ఎలీషా, ఎర్ర సుధాకర్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల,ఏప్రిల్ 03 (జనంసాక్షి):** చేవెళ్ల మునిసిపాలిటీ పరిధిలోని ఊరెళ్ళ గ్రామంలో చౌక ధర దుకాణంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య తెల్ల రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తుంది తెలంగాణ రాష్ట్రమేనని, ఈ నిర్ణయం చరిత్రాత్మకమని పేర్కొన్నారు. ప్రభుత్వం పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల, మొయినాబాద్ ముడిమ్యాల చైర్మన్‌లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారీ ఆగి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బెగరి రాములు, మాజీ వైస్ ఎంపీపి కర్నె శివ ప్రసాద్, ఉరెళ్ళ మాజీ సర్పంచ్‌లు మమ్మద్ జహంగీర్, ఉరడి నర్సింహులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## సన్న బియ్యం పథకం పేద ఇంటిలో సంతోషం



**షాబాద్, ఏప్రిల్ 03 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పేదింటిలో సంతోషం నింపిందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని ఆస్పల్లీగూడ చౌకధర దుకాణంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, ఎంపీడీవో అపర్ణ లతో కలిసి ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... పేదవారు ధనవంతుల వలె సన్న బియ్యం తినాలని సౌ హృదయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకం రూపొందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పెంపు : కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 3(జనంసాక్షి):** యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం గడువు ను పెంచినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా బిసి. ఎస్సీ. ఎస్టి. మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో కల్పించిందన్నారు అర్హులైన అభ్యర్థులు 2025 ఏప్రిల్ 14 లోపు మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు ఒక రేషన్ కార్డు కలిగి ఉన్న కుటుంబంలో ఒకరికి మాత్రమే దరఖాస్తు చేసే హర్హత ఉంటుందని తెలిపారు ఇట్టి పథకాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## బిసిసి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




**హయత్ నగర్, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** ఏప్రిల్ 21, 22 తారీకుల లో శంషాబాద్ లోని ఎలైట్ హెూటల్ లో జరుగు భవన నిర్మాణ కార్మికుల సంఘం నాలుగవ రాష్ట్ర మహా సభలు జయప్రదం చేయాలని, హయత్ నగర్ లేబర్ అడ్డలో ఏఐటీయూసీ ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు బోయపల్లి రాములు గౌడ్, రామావత్ సక్రు నాయక్‌ల ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల హక్కుల సాధన కోసమే నిరంతరం పోరాడుతున్న ఏఐటీయూసీ అనుబంధంగా పనిచేస్తున్న భవనిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కార్మికులకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర హరి సింగ్ నాయక్, బిఓసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్, బిఓసి హయత్ నగర్ మండల ప్రధాన కార్యదర్శి వీరస్వామి, బిఓసి జిల్లా సమితి సభ్యురాలు కవిత, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం కాంగ్రెస్ పార్టీకి సాధ్యం



**కొడంగల్ ,ఏప్రిల్ 03(జనంసాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో గాంధీనగర్ రేషన్ దుకాణం -7 లో సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము మాట్లాడుతూ దేశ చరిత్రలోనే పేదలకు ప్రజా పాలన ప్రభుత్వం రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేదల సంక్షేమం అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ప్రచార కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమ శేఖర్, ,దస్తాప్ప,సాయిలు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

◆సీఎం చిత్రపటానికి మహిళా కాంగ్రెస్ నేతల పాలాభిషేకం



**ఇబ్రహీంపట్నం,(జనంసాక్షి):** సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయం అని, బియ్యం పంపిణీ పేదలకు వరంలాంటిదని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మంచాల మండల పరిధిలోని ఆగపల్లి గ్రామంలో మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు లక్కుమల్ల లావణ్య, ఏ బ్లాక్ అధ్యక్షురాలు దూసరి లావణ్యల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సన్నబియ్యం పంపిణీతో నిరుపేదలకు నిజమైన ఆహారభద్రత లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, బాలశివుడు గౌడ్, చీమల జంగయ్య, రమాకాంత్ రెడ్డి, ఎరుపుల రాజు, బాలయ్య, గ్రామ అధ్యక్షుడు సావద్ రాజు, సాయిలు, అజయ్, అనిల్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పంపిణీ



**కొడంగల్ ,ఏప్రిల్ 03 (జనంసాక్షి):** కొడంగల్ మండలం అంగడి రాయిచూర్ గ్రామములో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాహసిల్దార్ బి.విజయకుమార్,మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, పిఎసిఎస్ అధ్యక్షులు శివకుమార్ గుప్తా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోడల రామ్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదప్రజల ఆకలితీర్చేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం కార్యక్రమం చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ జనార్ధన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య



మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, ఏప్రిల్ 03(జనంసాక్షి):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో బుధవారం రోజున కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతి వేడుకల్లో ముఖ్యతితులుగా పాల్గొన్న నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్ర రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాడు నిజాం పాలనలో ఆయన వ్యతిరేక విధానాలకు పోరాడిన దొడ్డి కొమరయ్య గొప్ప వీరుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు జెన్నేయాదగిరి , ప్రధాన కార్యదర్శి నోముల నాగరాజు కురుమ, సలహాదారుడు చిన్నం భాస్కం కురుమ సంఘం సభ్యులు వివిధ పార్టీల నాయకులు ,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహావిష్కరణ నూతన కమిటీ ఎన్నిక

**కొడంగల్, ఏప్రిల్ 03 (జనంసాక్షి):** కోడంగల్ మండలం పాటిమిది పల్లి గ్రామములో అంబేద్కర్ విగ్రహావిష్కరణ నూతన కమిటీనీ ప్రజా అంబేద్కర్ సంఘాల నాయకులు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షుడుగా నవల్గా పాండు, ఉపాధ్యక్షులు మంగ అశోక్, పోసగాళ్ళ నర్సిములు,ప్రధాన కార్యదర్శి మీదింటి గోపాల్, కశింపూర్ దస్తగిరి, కోశాధికారి మంగ మహేందర్,గౌరవ సలహాదారులుగా మంగ కిష్టప్ప, బలప్ప, బుగ్గప్ప తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు సంతోష్, యు.రమేష్ బాబు,రాథోడ్ సూర్య నాయక్, గౌరగళ్ళ కృష్ణ మౌర్య, మండల పూలే అంబేద్కర్ సంఘం నాయకులు అన్నారం సాయిలు, నాగారం అంబేద్కర్ సంఘం నాయకులు వెంకటేష్ యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ దొడ్డి కొమురయ్య జయంతి



**తాండూరు ఎప్రిల్ 3(జనంసాక్షి):** దొరల దురాగతాలపై తిరగబడిన బహుజన ఆత్మగౌరవ ప్రతీక, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు స్వర్గీయ దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా గురువారం తాండూరు పట్టణంలోని యశోదనగర్ పార్కులో దొడ్డు కొమురయ్య విగ్రహానికి తాండూరు నియోజకవర్గ కురువ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య విగ్రహనికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. వివిధ పార్టీల నాయకులు. మరియు కురువ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బొంరాస్ పేటలో పర్యటించిన డిఆర్డిఓ పిడి శ్రీనివాస్

**నెబర్ హుడ్ కేంద్రం, ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ వాహనం పరిశీలన**

**బొంరాస్ పేట,ఏప్రిల్ 3 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా డిఆర్డిఓ పిడి శ్రీనివాస్, డిపిఎం రామ్మూర్తి గురువారం బొంరాస్ పేట మండల కేంద్రంలోని వికలాంగుల మనోవిజ్ఞాన వికాస కేంద్రానికి వేసిన పెయింటింగ్ పనులను పరిశీలించారు. అనంతరం త్వరలో ప్రారంభించనున్న ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్ వాహనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సాయన్న,సీసీలు రాంచంద్రయ్య,యాదయ్య అధ్యక్షురాలు అనిత, కోశాధికారి భాగ్యమ్మ తదితరులు ఉన్నారు.





## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్, టిప్పర్ పట్టివేత





**బొంరాస్ పేట,ఏప్రిల్ 3 (జనంసాక్షి):** మండల పరిధిలోని మహంతిపూర్, మద్ది మడుగు తాండ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా గురువారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్,టిప్పర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని ఏఎస్ఐ ఏ.రాములు తెలిపారు. ట్రాక్టరు ఓనర్ కమ్ డ్రైవర్ సంతోష్,టిప్పర్ ఓనర్ కం డ్రైవర్ రవినాయక్‌పై కేసు నమోదు చేయడం జరిగిందని వెల్లడించారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ





**అల్వాల్, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్‌కు చెందిన లబ్ధిదారులకు రూ. 2,04,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ సభిత అనిల్ కిషోర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రంగమ్మకు రూ. 18,000, పి.మురళికి రూ. 30,000, తనుకు శ్రీనివాస్ రావుకు రూ. 39,000, అనసూయకు రూ. 60, 000, జంగా పుష్పకు రూ. 57,000 చెక్కులు పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కృషి చేస్తోందని, ముఖ్యంగా వైద్య ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు.

## ఏప్రిల్ 5 న రవిస్ బ్రిలియంట్ లో 'స్పెన్ ఎక్స్ పో'

**రాజేంద్రనగర్, ఏప్రిల్3(జనంసాక్షి):** భారత అంతరిక్ష పరిశోధ సంస్థ నేతృత్వంలోని జాతీయ రిమోట్ సెన్సింగ్ సెంటర్ కెఐ ల్యాబ్ సహకారంతో కాటేదాన్ శాంతినగర్‌లోని రవిస్ బ్రిలియంట్ స్కూల్ ఆవరణలో ఎప్రిల్ 5వ తేదీన 'స్పెస్ ఎక్స్ పో' నిర్వహిస్తున్న ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎస్.ఆర్. రజినీకాంత్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగే ఈ ఎక్స్‌పో లో విద్యార్థులకు పరిశోధనల నమూనాల తయారీకి కావలసిన అద్భుతమైన అనుభవం లభించనుందని విద్యార్థుల్లో సామాజిక ఆర్థిక సమస్యల పరిష్కారాలను చూపే ఆలోచనల దిశగా ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్, అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి కె.శంకర్‌రాథోడ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వగుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎన్.రెడ్డి తదితరులు హాజరవుతారని రజినీకాంత్ తెలిపారు.


## పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఏకరూప దుస్తుల క్లాత్ అందజేత



**బొంరాస్ పేట, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల విద్యాధికారి హరిలాల్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. 2025-26 వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం విద్యార్థులకు అందజేసే ఏకరూప దుస్తులకు సంబంధించి క్లాత్ మెటీరియల్ ను ముఖ్య అతిథిగా ఎంపీడీవో వెంకన్ గౌడ్ హాజరై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హరిలాల్,మండల మహిళా సమైక్య ఏపిఎం సాయిలు యాదవ్,సిసి యాదయ్య,రాంచంద్రయ్య తదితరులున్నారు.

## అల్వాల్‌లో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**అల్వాల్, ఏప్రిల్ 3(జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమ వీరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు అల్వాల్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య తెలంగాణ ప్రజల హక్కుల కోసం పోరాడిన మహా నాయకుడని, ఆయన త్యాగాలను కొత్తతరం గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని అల్వాల్ కురుమ సంఘం యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జయంతి ఉత్సవంలో అనిల్ కుమార్ కురుమ, వెంకటేష్ కురుమ, జయ తదితరులు పాల్గొన్నారు.



## దొడ్డి కొమురయ్య జయంతి వేడుకల్లో పాల్గొన్న బిజెపి నాయకులు

**కీసర, ఏప్రిల్ 03(జనంసాక్షి):** బుదవారం రోజున నాగారం మున్సిపాలిటీ పరిధిలోనీ సత్యనారాయణ కాలనీలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకల్లో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు జూపల్లి నరేష్ . ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు జెన్నే యాదగిరి , ప్రధాన కార్యదర్శి నోముల నాగరాజు కురుమ, సలహాదారుడు చిన్నంభాస్కర్ కురుమ కురుమ సంఘం సభ్యులు, బిజేపి పార్టీ నాయకులు ,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



**మల్కాజిగిరి, ఏప్రిల్4(జనంసాక్షి):** పాదచారుల దప్పిక తీర్చడానికి చలివేంద్రాలు దోహదపడతాయని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ పేట్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస చారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వైస్ ప్రేమ్ కుమార్ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్, రామ్ చందర్, నాగరాజు, ఎస్ఆర్ ప్రసాద్,సిరిగిరి రాజు,చంద్రశేఖర్, ఫరీద్, మనోజ్, ఇస్త్రారి, కొమురయ్య, ఇందిరా ప్రియదర్శిని, ఆశా, కనక లక్ష్మి, సంపత్ గౌడ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి కార్యక్రమంలో నవీన ఆదర్శ విద్యార్థులు

**కొడంగల్,ఏప్రిల్03 (జనంసాక్షి):** శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి 45వ బ్రహ్మోత్సవాలు భాగంగా నవీన ఆదర్శ హైస్కూల్ స్కూల్ విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు.విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమంలో పలు రకాల భక్తి పాటలతో ప్రేక్షకులను అల్లరించారు .సాంస్కృతిక కార్యక్రమాలు పాల్గొన్న విద్యార్థులకు మరియు పాఠశాల యాజమాన్యానికి దేవాలయ కమిటీ సభ్యులు,స్పాన్సర్ మెమెంటో లతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డివి.నరేష్ రాజ్ ఫౌండర్ డి .లక్ష్మివెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు ప్రేక్షకులు పాల్గొన్నారు.





## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల,ఏప్రిల్ 03 (జనంసాక్షి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య, ఆయన సేవలు చిరస్మరణీయం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విరుడని దొడ్డి కొమురయ్యను కొనియాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నైజాం సర్కారుకు వ్యతిరేకంగా విరోచితంగా పోరాడిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం ఆయన చేసిన పోరాటాలను గుర్తు చేశారు. నేటి సమాజానికి దొడ్డి కొమురయ్య పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, పెద్దోళ్ల ప్రభాకర్, కురుమ సంఘం నాయకులు దండు సత్యనారాయణ, టి కుమార్, సునుగంటి కుమార్, ముడిమ్యాల సొసైటీ వైస్ చైర్మన్ ఎర్ర మల్లేష్, కుర్వ మల్లేష్, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా సుభాష్‌నగర్‌లో సన్న బియ్యం పంపిణీ



**అల్వాల్, ఏప్రిల్ 3(జనంసాక్షి):** అల్వాల్ సర్కిల్ వెంకటపురం సుభాష్ నగర్ ఇందిరా నగర్ కాలనీలో ఉన్న 143వ రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన సరుకులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, రేషన్‌షాప్‌ల ద్వారా నిత్యావసర సరుకులను అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు సబితా అనిల్ కిషోర్, శాంతి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. డి.సి.ఎస్.ఓ సుగుణ భాయి ఉప్పల్, ఏ.ఎస్.ఓ సంధ్య, ఇన్స్పెక్టర్ మతి, రేషన్ షాప్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బాల్ రెడ్డి, జనరల్ సెక్రటరీ వై. శివకుమార్, స్థానిక నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, సయ్యద్ మోసిన్, సంపత్, చంద్రశేఖర్, ప్రేమ్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

## తెల్ల రేషన్ కార్డు కలిగిన పేదలకు సన్నబియ్యం ప్రారంభం

### చక్రంపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బాల్ రెడ్డి




**మోమిన్ పేట ఏప్రిల్ 3(జనంసాక్షి):** తెలంగాణ సర్కార్ ఉగాది మరియు రంజాన్ కానుకగా నేడు పేదలకు సన్నబియ్యం పంపిణీ పథకం ప్రారంభించిందని చక్రంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాల్ రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని చక్రంపల్లి గ్రామంలో చౌకధరల దుకాణం వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనికులే కాకుండా పేదలు కూడా సన్నబియ్యం తినాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున సన్నబియ్యం ఇస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం దొడ్డుబియ్యం ఇస్తుండగా.. వాటిని చాలామంది అమ్ముకుంటున్నారని, అదనంగా ఖర్చుచేసి సన్నబియ్యం కొనుగోలు చేస్తున్నారన్నారు. ఇక నుంచి అదనపు ఖర్చు లేకుండా ప్రభుత్వమే సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సన్న బియ్యం తీసుకున్న గ్రామస్తులు రేవంత్ రెడ్డి సర్కారుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహా రెడ్డి రేషన్ డీలర్ పాండు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యంని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కోట్‌పల్లి, ఏప్రిల్ 03(జనంసాక్షి):** ప్రతి పేదవాడికి సన్నబియాన్ని అందించాలని సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తాండూరు ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డి అన్నారు. కోటపల్లి మండల కేంద్రంలో గురువారం గురువారం విజయ్‌కుమార్ రేషన్ షాప్‌లో పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం కంకణాలపల్లి పంచాయతీలో ని మల్చుట్పల్లి తండాలో పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, తాసిల్దార్ శ్రీనివాసులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య , వైస్ చైర్మన్ నారాయణరెడ్డి ,మార్కెట్ మాజీ చైర్మన్ గోపాల్ రెడ్డి, నక్కల సర్పంచ్ విజయలక్ష్మి ,ఉప సర్పంచ్ రియాజ్ మాజీ సర్పంచ్ జ్ఞానేశ్వర్ , మాజీ మత్సశాఖ సంఘం అధ్యక్షులు నక్కల బందయ, వార్డ్ నంబర్స్ రమేష్,నర్సింలు, చిత్ర శేఖర్ పటేల్ , ఇషాముదిన్ ఖురేషి, ఖలీమ్ ఖురేషి ,తాయార్ ఖురేషి ,అహ్మద్ , అక్రమ్ ఖురేషి , ఉప్పరి రమేష్, అనిల్ కుమార్ ,ఉప్పరి చిన్న యాదప్ప ,విట్టల్ పంతులు తదితరులు పాల్గొన్నారు.



## సన్ ఫ్లవర్ స్కూల్ ఆధ్వర్యంలో అల్వాల్‌లో పర్యావరణ పరిరక్షణకు వృక్షారోపణ



**అల్వాల్, ఏప్రిల్ 3(జనంసాక్షి):** సన్ ఫ్లవర్ స్కూల్, డైమండ్ పాయింట్ ఆధ్వర్యంలో అల్వాల్ లోని కొత్తచెరువు వద్ద పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం నిర్వహించారు.వారు చెట్లను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ పాత్రను నెరవేర్చారు. భవిష్యత్ తరాలకు ఆక్సిజన్ ను అందించేందుకు చెట్ల పెంపకం ఎంతో అవసరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏలు వెంకటేష్, మహేందర్, స్థానికులు సురేందర్ ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్వో రజనీ, స్కూల్ ప్రిన్సిపాల్ సంగీత రఘురాం, హెచ్ఎం రిజ్వానా ఖాన్, ఉపాధ్యాయురాలు లావణ్య, ఇతర బోధనాసిబ్బంది పాల్గొన్నారు.

# పేదోడి కంచంలో సన్న బియ్యం బువ్వ

- సురంగల్ లో సన్న బియ్యం పంపిణి
- చేవేళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**మొయినాబాద్ ఏప్రిల్ 03 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కీలకమైన పథకాల అమలును కొనసాగిస్తోంది. గురు వారం నాడు మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సురంగల్ గ్రామంలో సన్న బియ్యం పంపిణి కార్యక్రమం ప్రాభించారు ఈ సందర్బంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లా డుతూ తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశపెట్టిన చౌక ధరల రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రజల్లో విశేషంగా ఆదరణ పొందుతోంది. ఈ పథకాన్ని చేవెళ్ల నియోజకవర్గంలో మరింత విజయవంతంగా అమలు చేయడం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కడుపు నింపడం కోసం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని చేపట్టిందని అన్నారు.నిరుపేదల కోసం మా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ చేయడం ప్రారంభించింది. పేదల కడుపు నిండేలా, వారికి పోషకాహారం అందేలా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోంది. ఈ కార్యక్రమం వల్ల లక్షలాది మంది పేదలు లబ్ధి పొందనున్నారు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలాగంటి మధుసూదన్ రెడ్డి, టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్, మైనబా పిఎసిఎస్ చైర్మన్ మందాడి చంద్రారెడ్డి, ముడిమల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, షాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల కావలి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం వెంకట్ రెడ్డి రవీందర్ రెడ్డి చంద్రారెడ్డి శ్రీనివాస్ వెలుగేపల్లి శ్రీనివాస్ యాదవ్ మహేందర్ ముదిరాజ్ నిడుదుల మహేందర్ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రేషన్ డిపో వద్ద ఏర్పాటుచేసిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమకు లభిస్తున్న రేషన్ బియ్యం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

# ఉచిత కంటిపొర చికిత్స శిబిరం ప్రారంభం

- జగపాల్ రెడ్డి స్మారకార్థం ఉచిత కంటి పరీక్షలు
- ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి
- ముఖ్య అతిథులుగా హాజరైన లట్టుపల్లి సుధారమణి దేవి,సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి






**తలకొండపల్లి ఏప్రిల్ 03(జనంసాక్షి):** గ్రామీణ సామాన్య ప్రజలందరికీ మెరుగైన కంటి చూపును అందించాలనే లక్ష్యంతోనే ఉచిత కంటిపొర చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు లట్టుపల్లి సుధామణి దేవి,ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేంద్రరెడ్డి అన్నారు.తలకొండపల్లి మండలం దేవుని పడకల్ గ్రామంలోని అవేర్ హాస్పిటల్ ప్రాంగణంలో గురువారం కీర్తిశేషులు జగపాల్ రెడ్డి స్మారకార్థం వారి తనయుడు ఎన్నారై కృష్ణదేవ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి గ్రామీణ పేదల కంటి చూపు మెరుగుపరిచే దిశగా 7 రోజులపాటు నిర్వహించే కంటి వైద్య శిబిరాన్ని లట్టుపల్లి సుధామణి దేవి,ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,లు హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఉచితంగా గ్రామంలో కంటి పరీక్షలు నిర్వహించి,కంటి పొరతో బాధపడుతున్న పేదలకు కీర్తిశేషులు జగపాల్ రెడ్డి స్మారకార్థం కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.గ్రామీణ ప్రజలందరూ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి,కంటి చూపు అందించే దిశగా కీర్తిశేషులు జగపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు పేదల కోసం శంకర నేత్రాలయ సహకారంతో ఉచిత సేవలు అందిస్తున్నారని వారు పేర్కొన్నారు.దేవుని పడకల్ గ్రామంలో అవేర్ సంస్థకు కీర్తిశేషులు జగపాల్ రెడ్డి తమ భూమిని సైతం పేదలకు ఉచితంగా అందించినట్లు వారు తెలిపారు.గ్రామీణ ప్రజలందరూ ఉచిత కంటి పరీక్షల వంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో లట్టుపల్లి సుధామణి దేవి,శశిపాల్ రెడ్డి,నందినీ రెడ్డి,అనురాధ రెడ్డి,భారతీదేవి,మధుసూదన్ రెడ్డి,సురేందర్ రెడ్డి,లోక్‌పాల్ రెడ్డి,లోక్‌నాథ్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,రాజ్ కుమార్ రెడ్డి,శంకర్ నేత్రాలయ వైద్య సిబ్బంది,మాధవన్ జి అవేర్ హాస్పిటల్ వైద్య సిబ్బంది,ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ వికలాంగుల కాలనీలో కార్డెన్ సెర్చ్

- అనుమతి లేని వాహనాలు, మద్యం బాటిల్స్ స్వాధీనం



**జవహర్ నగర్ ఏప్రిల్ 3 (జనంసాక్షి):** రాచకొండ సీపీ సుధీర్ బాబు ఆదేశాల మేరకు, మల్కాజిగిరి డీసీపీ ఆధ్వర్యంలో జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వికలాంగుల కాలనీలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడింది. ఈ ప్రత్యేక తనిఖీ కార్యక్రమంలో కాలనీలోని 24 బ్లాక్స్‌లో సుమారు 200 ఇళ్లను పోలీసులు జల్లెడ పట్టారు. ప్రతి ఇంట్లోని నివాసితులను చెక్ చేసి, వారి ఆధార్ కార్డులు, వాహనాల డాక్యుమెంట్లు (డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ) పరిశీలించగా, సరైన అనుమతి పత్రాలు లేకపోయిన 20 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే, అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించి 17 మద్యం బాటిల్స్‌ను అధికారులు పట్టుకున్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో 130 మంది పోలీస్ సిబ్బంది పాల్గొని, 12 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కాలనీలో పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. సామాజిక భద్రత, శాంతి భద్రతలను కాపాడేందుకు ఇలాంటి సోదాలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

# బడుగు వర్గాల సర్వాయి బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న గౌడ్

- పాపన్నకు శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళి



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 03 (జనంసాక్షి):** తెలంగాణ ప్రాంత ఉద్యమ నేత...బడుగు బలహీన వర్గాల సిసలైన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని రాష్ట్ర ప్రజాపద్దల కమిటీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. పాపన్న గౌడ్ 315వ వర్ధంతిని పురస్క రించుకొని శేరిలింగంపల్లి నియోజ కవర్గం మియాపూర్ డివిజన్ పరిధి ఆల్విన్ కాలనీ చౌరస్తాలో నెలకొని ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి రాష్ట్ర ఎంబిసి చైర్మన్ జేరిపేటి జైపాల్, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, దొడ్ల వెంకటేష్ గౌడ్ తదితరులతో కలిసి గురువారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి లీలానంద గౌడ్, కోశాధికారి నిమ్మల ధాత్రినాథ్ గౌడ్, గౌడ సంఘం ప్రముఖులు పి అశోక్ గౌడ్, యాదగిరి గౌడ్, కరుణాకర్ గౌడ్, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్, నిమ్మల ఆనంద్ గౌడ్, మూల అనిల్ గౌడ్, ఏకాంత్ గౌడ్, లింగం గౌడ్, మల్లేష్ గౌడ్, రాములు గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, వీరేందర్ గౌడ్, పవన్ గౌడ్, సాయికుమార్ గౌడ్, జగన్ గౌడ్, గణేష్ గౌడ్ మరియు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,చాంద్ పాషా, జహీర్, మల్లేష్ గౌడ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో మొయ్యి సుజాతకు ఇండియన్ ఎక్సలెన్సీ అవార్డు






**అల్వాల్, ఏప్రిల్ 3(జనంసాక్షి):** బిజేపి సీనియర్ నాయకురాలు మొయ్యి సుజాత తన అసాధారణ సేవా కార్యక్రమాలతో భారతదేశానికి గర్వకారణంగా నిలిచారు. ఆమె సమాజానికి చేసిన విశేష సేవలకు గుర్తింపుగా ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆమెను “ఇండియన్ ఎక్సలెన్సీ అవార్డు” తో గౌరవించింది. ఈ పురస్కారాన్ని ఆమె ప్రజా సేవ, సామాజిక సంక్షేమం, సమాజాభివృద్ధికి చేసిన కృషికి గుర్తింపుగా ప్రదానం చేశారు. ఆమె నిరుపేదల అభివృద్ధి, మాజీ సైనికుల సంక్షేమం, మహిళా సాధికారత, మౌలిక వసతుల అభివృద్ధి, సామాజిక కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి రంగాలలో చేసిన కృషి ఆదర్శప్రాయమైనదని నిపుణులు ప్రశంసించారు. ఈ అవార్డు డాక్టర్ మీనాక్షి, డాక్టర్ పవని మరియు డాక్టర్ స్వర్ణ శ్రీ నేతృత్వంలో హైదరాబాద్‌లోని ఒక ప్రత్యేక కార్యక్రమంలో ప్రదానం చేయబడింది. ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వ్యవస్థాపక సంపాదకుడు డాక్టర్ వివేకానంద బాబు ఈ పురస్కారాన్ని అందజేశారు.

## నూతన ఆలయానికి ఎమ్మెల్యే భూమి పూజ

**కాప్రా ఏప్రిల్ 03(జనంసాక్షి):** ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం కాప్రా డివిజన్ పరిధిలోని వంపు గూడ కమ్యూనిటీ హాల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న బంగారు మైసమ్మ దేవాలయం నూతన ఆలయానికి భూమి పూజ ముఖ్యఅతిథిగా హాజరై ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆ బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖసం తోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, కిట్టు ఆలయ కమిటీ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.



## గబ్బిలాలపేటలో బీరప్ప గుడి భూమి పూజ



**జవహర్‌నగర్ ఏప్రిల్ 03 (జనంసాక్షి):** మున్సిపల్ కార్పొ రేషన్ పరిధిలోని గబ్బిలాలపేటలో కురుమ సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో బీరప్ప గుడి నిర్మాణానికి భూమి పూజ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బస్తి వ్యవస్థాపకులు తురుగొండ రామన్న, మాదిగ కరాటే రాజు ,మేడ నాగభూషణం ప్రత్యేకంగా ఆహ్వానించి, వేద మం త్రాల నడుమ భూమిపూజను సంప్రదాయబద్ధంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ఆలయ నిర్మాణం ముఖ్యమైన భాగమని, భవిష్యత్ తరాలకు ఆధ్యాత్మిక కేంద్రంగా మారేలా ఈ ఆలయాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. కురుమ సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులు ఆలయ నిర్మాణం వేగంగా పూర్తి కావాలని కోరుకున్నారు.

### తనపై లేనిపోని పుకార్లు వ్యాప్తి చెందిస్తున్నాడని..

# ఇటుకలతో కొట్టి బాలుడు హత్య





**రాజేంద్రనగర్, ఏప్రిల్3(జనం సాక్షి) :** మీరాలం ట్యాంక్ వద్ద బాలుడి హత్య కేసును అత్తాపూర్ పోలీసులు ఛేదించారు. హత్య జరిగిన 12 గంటల్లోపే దుండగులను పోలీసులు అరెస్టు చేశారు. గురువారం తెల్లవారు జామున 3 గంటలకు జరిగిన బాలుడి హత్య కేసులో రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ పర్యవేక్షణలో అత్తాపూర్ పోలీసులు కేసును చేదించారు. డీసీపీ తెలిపిన విరాల ప్రకారం మృతుడు ఆసన్ నగర్ కు చెందిన సిమ్లాన్(15) స్థానికులైన దుండగులు అజార్ నాగేందర్ లు తమపై లేని, పోనీ పోని పుకార్లు వ్యాప్తి చెందిస్తున్నాడని కక్షగట్టుకొని పథకం ప్రకారం తలపై ఇటుకలతో మోది హత మార్చారు. నిందితుడు అజార్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్ గా2 కేసుల్లో కీలకంగా ఉన్నాడు. మరో దుండగుడు నాగేంద్ర పై అత్తాపూర్ పోలీస్ స్టేషన్లో ఎన్ డి పి ఎస్ చట్టం కింద కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. నిందితులిద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని అత్తాపూర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు.

## విద్యుత్ తీగలను అల్లుకున్న పిచ్చి మొక్కలు

### విద్యుత్ ఘాతానికి మృతి చెందిన వానరం



**మొగుడంపల్లి,(జనం సాక్షి):** మండల కేంద్రంలోని గోపనపల్లి గ్రామం లో గురువారం ఉదయం సమయం లో విద్యుత్ షాక్ తో వానరం మృతి చెందింది.గ్రామంలో అంగన్వాడీ పాఠశాల దగ్గర ఉన్న ట్రాన్స్ఫార్మర్ చుట్టూ విద్యుత్ స్తంభాలకు పిచ్చి మొక్కల తీగలు దట్టంగా అల్లుకున్నాయి. పక్కన మురుగు కాల్వ ఉండడంతో తీగజాతి మొక్కలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఉన్నతాధికారుల క్షేత్రస్థాయిలో నిర్వహణ పనులు పర్యవేక్షణ లోపం కారణంగా కిందిస్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చెట్లకు కరెంట్ ప్రసారమైతే మనుషులకు అంగన్వాడీ లో చదువుతున్నా పిల్లలకు,జీవాలకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. వెంటనే అధికారులు స్పందించి అల్లుకున్న తీగలను ట్రాన్స్ఫార్మర్ వద్ద పిచ్చి మొక్కలను తొలగించేల చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా శ్రీపాండురంగ ఆలయ వార్షికోత్సవ ఊరేగింపు మహోత్సవం



**రాయికోడు, (జనం సాక్షి) :** రాయికోడ్‌లోని శ్రీ రుక్మిణి పాండురంగ వితలేశ్వర ఆలయ 14వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించడం నిర్వహించారు. ముందుగా అర్చకులు సకరాం జోషి, సందీప్ జ్యోసీలు శ్రీరుక్మిణి పాండురంగడికి అభిషేకం,ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రతేకంగా అలంకరించిన వాహనంపై ఉత్సవ విగ్రహాలను ఉంచి డప్పుచప్పుళ్ల మధ్య పిల్లలు,పెద్దలు,యువకులు భజన చేస్తూ, నృత్యాలు చేస్తూ మహిళలు నిండు కలశాలతో పురవీధులగుండా ఊరేగింపు నిర్వహించారు. తదుపరి శ్రీ రుక్మిణి పాండురంగడికి మహా హారతి ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు, ఈ సందర్భంగా ఆలయ సన్నిధిలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, పుర ప్రముఖులు, భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మత సామ్రాస్యానికి ప్రతిక రంజాన్

### సిడిసి చైర్మన్ గాడీల రామ్ రెడ్డి



**సదాశివపేట (జనం సాక్షి) :** రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతిక అని సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గురువారం సదాశివపేట పట్టణంలో ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిడిసి చైర్మన్ గడిల రామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవాలని అన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సడాకుల కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, అత్మకమిటి చైర్మన్ ప్రభు, మాజి కౌన్సిలర్ లు పట్లూరి నాగరాజ్ గౌడ్ ,గుండు రవి,పట్టణ మైనారిటీ అధ్యక్షుడు చోటు భాయ్,నాయకులు శేజ్జు, సజీద్,గౌస్, సాబేర్,వసీం దాదా, వాజీద్,మజీద్ పాల్గొన్నారు.

## మెదక్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా మర్కంటి రాములు



**మెదక్ జిల్లా బ్యూరో, (జనం సాక్షి ):** జిల్లా కోర్టు సముదాయాన్ని అభివృద్ధి చేస్తామని, ప్రతి జిల్లాలో అనుకూలమైన సముదాయాల గురుంచి కృషి చేస్తామని నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మర్కంటి రాములు అన్నారు. మెదక్ పట్టణములో గురువారం జిల్లా కోర్టు లో నూతన బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక అయ్యింది. నూతన కార్యవర్గానికి సీనియర్ న్యాయ వాదులు బార్ కౌన్సిల్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మీడియాతో మాట్లాడుతూ ప్రతి కోర్టులో న్యాయ మూర్తుల తగ్గిన సిబ్బందికి కృషి చేస్తామని వెల్లడించారు. నాకు వెన్నంటి ప్రోత్సహం ఇచ్చున ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యవర్గ ములో ఉప అధ్యక్షులుగా ఆకుల శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ కరుణాకర్ లైబ్రరీయన్ వాలకటి నర్సములు, క్రీడా కార్యదర్శి అశోక్ కుమార్, కార్యవర్గ సభ్యులు, మంజుల లక్ష్మన్ గౌడ్, సాయి కుమార్, నాగరాజ్, జీవన్ రావు ఎన్నిక అయ్యారు.

# ఘనంగా ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

### నర్సాపూర్‌కు భారీ బైక్ ర్యాలీ



**శివ్వంపేట జనంసాక్షి:** కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవులరాజిరెడ్డి జన్మదిన వేడుకలు మండల పరిధిలోని ఆయా గ్రామాలతో పాటు మండల కేంద్రమైన శివ్వంపేటలో గురువారం ఘనంగా జరిగాయి. శివ్వంపేటలోని తూప్రాన్- నర్సాపూర్ ప్రధాన రహదారిపై మండల కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, సొసైటీ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి, పెద్దపట్లోరి మాధవ రెడ్డి లు కేకు కట్ చేశారు. ఆ తర్వాత వారు సుమారు 400 బైక్ లతో నర్సాపూర్ వరకు భారీ బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమని, నాడు భారత ప్రధానులుగా పనిచేసిన రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు ల నాయకత్వాలలో భారతదేశంలో తీసుకువచ్చిన ఆర్థిక సంస్కరణల ద్వారానే దేశం ఈరోజు ప్రగతిపథంలో ముందుకు వెళుతుందన్నారు. కెసిఆర్ తన పదేండ్ల పదవి కాలంలో అప్పుల కుప్పతో చిప్ప చేతికిస్తే, ఈ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టి నుంచి ఒక్కొక్కటి చక్కబెట్టుకోవస్తూ, ఉగాది నుంచి పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ, ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగ యువకులకు ప్రభుత్వ ఉద్యోగాల కల్పన, 21 వేల కోట్లతో రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూపాయలతో గ్యాస్ సిలిండర్ ఇలా ప్రతి సంక్షేమ పథకాన్ని పేద ప్రజలకు అందించడం జరుగుతుందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా నర్సాపూర్ కు తరలి వెళ్లిన వారిలో కాంగ్రెస్ నాయకులు, స్థానిక సొసైటీ వైస్ వేణుగోపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కమల పూల్ సింగ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అక్బర్, నాయకులు వారాల గణేష్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు తిరుపతి రాథోడ్, గౌరీశంకర్, కాముని శ్రీనివాస్, రాఘవరెడ్డి, దొంతి శ్రీనివాస్, గోమారం వెంకట్ రెడ్డి, బిజిలిపూర్ జాంగిర్, చింతల లక్ష్మారెడ్డి, గడ్డం రాజు, అరుణ్, షేకాలీలతో పాటు అన్నీ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మార్పు.. మార్పు అంటేనే కాంగ్రెస్ పార్టీ



**చేర్యాల (జనంసాక్షి) :** బీసీ, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదించడంతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కూడా సంబరాలు జరుపుకుంటున్న సమయం ఇతని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు అంబటి అంజయ్య గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే అన్నారు. అదేవిధంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా నేడు బీసీ ,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో చెప్పిన విధంగా ఒక్కొక్క హామీ నెరవేర్చుకుంటూ రానున్న రోజుల్లో ఇంకా ఎన్నెన్నో సంక్షేమ పథకాలు అమలు చేయనున్నదని తెలియజేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి నాయకత్వంలో జనగమ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలియజేశారు.